News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :159 | ఖమ్మం | గురువారం, జూలై 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ‘మహాలక్ష్మి’తో ఆర్టీసీ బలోపేతం

- రాష్ట్రంలో రూ.20 వేల కోట్లతో రోడ్ల మరమ్మతులకు ప్రణాళిక
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి
- ఎంజీబీఎస్‌లో ఘనంగా మహిళల 200 కోట్ల ప్రయాణ వేడుకలు



మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ పథకానికి సంబంధించి జీరో టికెట్ల మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంస్థకు చెల్లిస్తోందన్నారు. బుధవారం ఎంజీబీఎస్‌లో నిర్వహించిన మహాలక్ష్మి – మహిళల 200 కోట్ల ప్రయాణ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2,400 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసింది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు 2,800 ఎలక్ట్రిక్ బస్సులను కొనేందుకు సంస్థ కసరత్తు చేస్తోంది. ఉచిత ప్రయాణమే కాదు.. బస్సులకు అతివలను యజమానులను చేశాం. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి చేయడానికి సర్కారు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఆర్టీసీ మునిగిపోతున్న పడవ కాదు... లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. వచ్చిన ఆదాయంతో కొత్త బస్సులు కొంటోంది. మహాలక్ష్మి పథకానికి ముందు ఒక్క రోజు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ప్రస్తుతం 65 లక్షల మంది ప్రయాణిస్తున్నారు” అని వివరించారు. అనంతరం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్... పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. మహిళలు 200 కోట్ల ప్రయాణాలు చేసిన సందర్భంగా రాష్ట్రంలోని 97 డిపోలు, 324 బస్‌స్టేషన్లలో ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుతో పాటు నియామకాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రతి గ్రామం నుంచి మండలానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి

వివరాలు 2లో..



# 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

- అందుకోసం భాజపా మెడలు వంచుతాం
- బీసీల్లో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు కల్పించడంపై ఆ పార్టీది తొండి వాదన
- గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్రల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు
- ఆ విషయం అమిత్‌షా కూడా చెప్పారు
- అది తప్పయితే పార్టీ నుంచి ఆయన్ను బహిష్కరించండి
- ఉపరాష్ట్రపతిగా దత్తాత్రేయకు అవకాశం ఇవ్వాలి
- దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న భాజపా మెడలు వంచైనా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు సాధించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. బీసీల్లో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు అమలుచేయడాన్ని అంగీకరించబోమన్న భాజపాది తొండి వాదన అని కొట్టిపారేశారు. బుధవారం ఇక్కడి తన అధికార నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. “బీసీ రిజర్వేషన్లపై శాసనసభలో చర్చ జరిగినప్పుడు భాజపా ఎమ్మెల్యేలు మద్దతు పలికారు. కానీ ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాత్రం అందులోంచి ముస్లింలను తొలగించాలని వితండవాదం చేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లపై కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచందర్‌రావులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్, యూపీ, మహారాష్ట్రల్లో 40–50 ఏళ్ల నుంచి ముస్లిం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. హోంమంత్రి అమిత్‌షా కూడా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అది తప్పయితే ఆయనను భాజపా నుంచి బహిష్కరించండి. లేదా సస్పెండ్ చేయండి. మోదీ పుట్టిన, ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్,

వివరాలు 2లో..

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు షాక్..

## ఆ కేసు రీ ఓపెన్.. కోర్టు సమన్లు జారీ



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు బుధవారం (జులై 23) గుంటూరు కోర్టు సమన్లు జారీ చేయటం సంచలనంగా మారింది. ఎన్నికల ముందు నమోదైన కేసు.. కూటమి ప్రభుత్వం విత్ డ్రా చేసుకున్న తర్వాత మళ్లీ రీ ఓపెన్ కావడం చర్చనీయాంశంగా మారింది.ఏపీలో 30 వేల అమ్మాయిలు మిస్సింగ్ కు వాలంటీర్లే కారణమని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు.

వివరాలు 2లో..



# ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

- ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య
- కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య

వివరాలు 2లో..



# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి నుంచి కీలక సమాచారం సేకరించాం!

- హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న తొమ్మిది మంది అరెస్టు
- అరెస్టైన ఇద్దరు కీలక వ్యక్తులకు ముంబై డ్రగ్స్ వ్యాపారులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తింపు
- నిందితుల నుంచి రూ. 69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేశామని, అందులో రవివర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తుల నుంచి ముఖ్యమైన సమాచారం సేకరించామని నగర సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.నగరంలో డ్రగ్స్ విక్రయిస్తుండటంతో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, ఒక తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ ఆనంద్ కేసు వివరాలను వెల్లడించారు. డ్రగ్స్ కేసులో అరెస్టైన వారిలో ఇద్దరు కీలక వ్యక్తుల నుంచి ముఖ్యమైన సమాచారం సేకరించామని తెలిపారు. వారిలో రవివర్మకు ముంబైకి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, అక్కడ వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని తెలిపారు. అతడి నుంచి నిందితులు హైదరాబాద్‌కు కొకైన్ తీసుకు వస్తున్నారని వెల్లడించారు.ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని అరెస్టు చేయడంతో ఈ ముఠా గుట్టు రట్టయిందని తెలిపారు. నిందితుల నుంచి రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

వివరాలు 2లో..

# పునరుద్ధరించకపోతే జైలుకే..



వివరాలు 2లో..

- కంచ గచ్చిబౌలి చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సీరియస్
- కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు
- నరికిన చెట్ల స్థానంలో మొక్కలు పెంచాలన్న కోర్టు
- పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులను జైలుకు పంపిస్తామని హెచ్చరిక

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో వైఎస్ సునీత భేటీ



- 2019 ఎన్నికల ముందు వివేకా హత్య
- సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం చేస్తున్న వివేకా కుమార్తె
- ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన సీబీఐ

వివరాలు 2లో..

# బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

- తెలంగాణ ముఖ్యమంత్రి పీఠం.. ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు
- మధ్యప్రదేశ్‌లో వరుసగా బీసీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారని వెల్లడి
- మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



వివరాలు 2లో..

# మా దేశంలో పర్యటించండి...

## నారా లోకేశ్ ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్

- విజయవాడలో ఇన్వెస్టోపియా గ్లోబల్ సదస్సు
- హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్, యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్
- యూఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటామన్న లోకేశ్



వివరాలు 2లో..

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఆర్ఎస్ఎస్ పుట్టిన మహారాష్ట్రల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసిన తర్వాతే తెలంగాణలో ఆ డిమాండ్ చేయాలి. ఆ పార్టీకి ధైర్యం ఉంటే ఆ మూడు రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేసి చూపాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

**సెప్టెంబరు 30 లోపు అన్ని ఎన్నికలూ పూర్తిచేస్తాం**

'ఈ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమిలోని మిగిలిన పక్షాలను కూడా సమన్వయం చేసుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయడానికి నేను ఇక్కడికొచ్చా. హైకోర్టు ఆదేశాల మేరకు 30 రోజుల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించి సెప్టెంబరు 30 లోపు అన్ని ఎన్నికలూ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దాన్ని సాధించాలంటే రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. అందుకోసం దానిపై ఒత్తిడి తేవడానికి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్‌తోపాటు, ఇండియా కూటమి ఎంపీలను కలిసి రిజర్వేషన్లను సాధించి బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో దిల్లీకొచ్చా. అసెంబ్లీలో బిల్లులు చేసి కేంద్రానికి పంపిన విషయం గురించి గురువారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని కలిసి వివరిస్తా. కాంగ్రెస్ ఎంపీలందరికీ కూడా ప్రజంటేషన్ ఇస్తా.

**వివరాలు అసెంబ్లీలో పెడతాం...**

మేం నిర్వహించిన కులగణనకు సంబంధించిన అన్ని వివరాలూ అసెంబ్లీలో వెల్లడించాం. ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్వతంత్ర కమిషన్ మూడురోజుల క్రితం నివేదిక ఇచ్చింది. దానిపై మంత్రివర్గంలో చర్చించి అసెంబ్లీలో పెట్టి ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడిస్తాం. వాటిని బహిర్గతం చేసే ముందు న్యాయపరంగా ఎదురయ్యే సమస్యల గురించి చర్చించుకొని ఇవ్వాల్సి ఉంటుంది. వ్యక్తిగత వివరాలు బహిర్గతం చేయడానికి చట్టం అనుమతించదు. రాష్ట్రంలో 56.4% బీసీలు, 17.45% ఎస్సీలు, 10.8% ఎస్టీలు, 10.9% ఉన్నతవర్గాలు, ఏ కులమూ లేదని ప్రకటించుకున్నవారు దాదాపు 3.9% ఉన్నారు.

**అనడం.. పారిపోవడం భాజపాకు అలవాటు**

మూడు సాగు చట్టాలను రద్దు, జనగణనలో కులగణన అంశాలపై కేంద్రం దిగొచ్చింది. అనడం పారిపోవడం భాజపాకు అలవాటు. కేంద్ర ప్రభుత్వం 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చిన తర్వాత 50% మూలసూత్రమే వర్తించదు. దానికి కాలంచెల్లిపోయింది. ఇప్పుడు 60% రిజర్వేషన్లు అమలవుతున్నాయి" అని సీఎం పేర్కొన్నారు.

దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చి భాజపా తన తప్పుల్ని సరిదిద్దుకోవాలి ఉపరాష్ట్రపతి స్థానాన్ని తెలంగాణకు చెందిన ఓబీసీ నాయకుడు బండారు

దత్తాత్రేయకు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. "రాష్ట్రపతి పదవికి వెళ్లాల్సిన వెంకయ్యనాయుడిని ఇంటికి పంపారు. దత్తాత్రేయ లోక్‌సభ స్థానాన్ని తీసుకొని కిషన్‌రెడ్డికి... బండి సంజయ్ అధ్యక్ష స్థానాన్ని తొలుత కిషన్‌రెడ్డికి, ఇప్పుడు రామచందర్‌రావుకు ఇచ్చారు. అటు తెలుగువారికి, ఇటు వెనుకబడిన వర్గాలకు అన్యాయంచేసిన భాజపా ఇప్పుడు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చి తన తప్పుల్ని సరిదిద్దుకోవాలి" అని అన్నారు. దత్తాత్రేయ అభ్యర్థిత్వానికి ఇండియా కూటమి మద్దతు ఇస్తుందా అన్న ప్రశ్నకు బదులిస్తూ ఆ విషయం తనకు తెలియదని, తాను తెలంగాణ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నానని అన్నారు. భాజపా పెద్దలు దిల్లీలో ఎదిగిన తెలుగు నాయకత్వాన్ని పక్కకు తప్పించి మాకు ప్రాతినిధ్యమే లేకుండా చేశారని ఆరోపించారు. కనీసం తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలైనా దత్తాత్రేయకు మద్దతు పలుకుతారా అన్న ప్రశ్నకు స్పందిస్తూ కాంగ్రెస్ ఎంపీలు కేరళ, తెలంగాణ అని వేర్వేరుగా ఉండరని, అంతా కాంగ్రెస్‌కు చెందినవారే కాబట్టి దానిపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. హిందీని దేశవ్యాప్తంగా రుద్దడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే రెండో భాషగా గుర్తింపు పొందిన తెలుగును కనీసం ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లలో మూడో భాషగా అమలుచేసి చూపాలని డిమాండ్ చేశారు.

**ఎంపీ సీఎం రమేశ్ కంపెనీకి రోడ్ల కాంట్రాక్టు వచ్చిన మాట వాస్తవమే**

"రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సొంత ఇళ్లలోని వారి ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ పరిస్థితి వచ్చిందంటే వారి మధ్య బంధాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. లోకేశ్‌ను కేటీఆర్ కలవడాన్ని నేను తప్పుబట్టలేదు. నేను పగటి పూట చంద్రబాబును కలిస్తే విమర్శించిన కేటీఆర్..

చీకట్లో లోకేశ్‌ను కలవడాన్ని ఏమంటారని మాత్రమే ప్రశ్నించా. భాజపా ఎంపీ సీఎం రమేశ్ నేతృత్వంలోని రిత్విక్ కంపెనీకి ఫ్యూచర్‌సిటీలో రోడ్ల కాంట్రాక్టు వచ్చిన మాట వాస్తవమే. మేము టెండర్లు బహిరంగంగా పిలిచాం. వాళ్లు కూడా బహిరంగంగానే టెండర్లు వేశారు. ఇందులో దాయడానికి ఏమీలేదు" అని రేవంత్ వివరించారు. ఎవర్నో ఒకర్ని అడ్డుపెట్టుకొని బీసీ రిజర్వేషన్లను భాజపా అడ్డుకోవాలనుకుంటే తెలంగాణ ప్రజలు ఆ పార్టీని రాష్ట్రంలో పూర్తిగా తుడిచిపెట్టేస్తారు. ఆ పరిస్థితి రాకుండా తెలంగాణ చేసిన 42% బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అండగా నిలుస్తున్నామని ప్రకటించి బీసీలపట్ల అభిమానాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం భాజపాకు ఉంది.

తెలంగాణలో ముస్లింలకు మత ప్రాతిపదికన ఎలాంటి రిజర్వేషన్లూ కల్పించడంలేదు. కేవలం వెనుకబాటుతనం ప్రాతిపదికనే అమలుచేయబోతున్నాం. మేం చేసింది సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే. మత సర్వే కాదు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు షాక్..

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యాఖ్యలపై కొంత మంది అప్పట్లో ఫిర్యాదు చేయగా.. గత ప్రభుత్వం కేసు నమోదు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం రాగానే ఆ కేసు విత్ డ్రా చేసుకున్నారు.లేటెస్ట్ గా కేసు రీఓపెన్ చేయాలని జడా శ్రావణ్ కుమార్ వాలంటీర్ల తరుఫున పిటిషన్ వేశారు. పిటిషన్ ను స్వీకరించిన గుంటూరు కోర్టు.. కేసుకు నెంబర్ ఇచ్చి పవన్ కల్యాణ్ కు సమన్లు జారీ చేసింది.

వైసీపీ పాలనలో రాష్ట్రంలో 30 వేల మంది యువతులు అదృశ్యమయ్యారని, ఈ ఘటనలకు వాలంటీర్లే కారణమంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేశారు పవన్. వాలంటీర్లు వైసీపీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సేకరించిన డేటానే ఇందుకు కారణమని అప్పట్లో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లతో ఫిర్యాదులు చేయించింది.

ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. ఈ పిటిషన్ ను క్వాష్ చేయాలంటూ పవన్ కల్యాణ్ పిటిషన్ దాఖలు చేయటంతో విచారణ జరిపిన హైకోర్టు స్టే విధిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం కేసును ఉపసంహరించుకుంది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు ఎన్నికల సమయంలో పలు చర్చలకు దారి తీశాయి. జగన్ ప్రభుత్వంలో నిజంగానే అమ్మాయిలు మిస్సయ్యారా అనే కోణంలో చర్చ జరిగింది. అయితే పవన్ చేసినవి అసత్య ఆరోపణలు అని అప్పట్లో కొందరు విమర్శించారు. ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ ఖండించింది. కేంద్ర హోంశాఖ రిపోర్టును ఉంటకిస్తూ.. పవన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు, ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. వాలంటీర్లు కేసులు వేశారు. ఎన్నికల్లో గెలిచి, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వం కేసును ఉపసంహరించుకుంది. అయితే ప్రస్తుతం జడా శ్రవణ్ మరోసారి పిటిషన్ వేయడంతో కేసు రీ ఓపెన్ అయ్యింది.

# మా దేశంలో పర్యటించండి...

:డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ %-% ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఎఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఎఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు.

ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం

వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఎఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఎఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఎఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.

# నారా లోకేశ్ చొరవతో... విశాఖకు పెట్టుబడుల వెల్లువ!

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పేరుమోసిన కంపెనీలు వస్తున్నాయి. తద్వారా విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు.

గత ఏడాది కాలంలో మంత్రి లోకేశ్ చేస్తున్న కృషితో విశాఖ ఐటీ హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేశ్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35 వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆ రోజున ఎంఓయూలు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 2 5 వేల ఉద్యోగాలు.. ఏఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000 కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటుచేయడం ద్వారా 10 వేలమందికి ఉద్యోవగాశాలు కల్పించనుంది. అదేవిధంగా ఎస్ఐపీబీ ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో



డేటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ప్రఖ్యాత ఐటీ సంస్థలైన టీసీఎస్ (12 వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1,583కోట్ల పెట్టుబడి, 8 వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటాసెంటర్లపై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి.గత ఏడాది నవంబర్ లో లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

# ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

భారత్ – పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు."కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు.భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.

# పునరుద్ధరించకపోతే జైలుకే..

కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు ఈరోజు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించింది. లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని మరోమారు హెచ్చరిం చింది. ఈ మేరకు హెచ్ సీయూ సమీపంలోని కంచగచ్చిబౌలి భూముల వివాదంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ భూమిలో పర్యావరణ పునరుద్ధరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం దాఖలు చేసిన అఫిడవిట్ ను ధర్మాసనం పరిశీలించింది. గత విచారణలో ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కంచగచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేసి పర్యావరణ పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు అఫిడవిట్ లో పేర్కొంది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించడానికి సమయం కావాలని అమికస్ క్యూరీ కోరడంతో సుప్రీం ధర్మాసనం విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. గత విచారణలో సీజేఐ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేసి, నరికిన చెట్ల స్థానంలో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఉన్నతాధికారులంతా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. కంచగచ్చిబౌలి అటవీ ప్రాంతంలోనే ప్రత్యేకంగా జైలు నిర్మించి అధికారులను అందులోనే ఖైదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు చేపట్టి, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకున్న చర్యలను కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది. తాజాగా ఈరోజు కంచగచ్చిబౌలి భూముల కేసును విచారించింది.

# బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా ఆసక్తికరంగా స్పందించారు. బీజేపీలో కుల రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ నాయకుడు శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్‌లో ఇరవై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన తర్వాత కూడా అక్కడ బీసీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమించారని తెలిపారు.

బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో బీసీ నేతలే ముఖ్యమంత్రులుగా ఉన్నారని ఆయన వెల్లడించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన అన్నారు. ఆరు నెలల్లోనే పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని జోస్యం చెప్పారు. మీరు ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడగగా, తనను అభిమానించే వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి నుంచి కీలక సమాచారం సేకరించాం!

- మొదటి పేజీ తరువాయి

కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తోన్న పవన్ భాటీని కూడా అరెస్టు చేసినట్లు సీవీ ఆనంద్ తెలిపారు. హేమసింగ్ అనే వ్యక్తితో కలిసి పవన్ డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

# 'మహాలక్ష్మి'తో ఆర్టీసీ బలోపేతం

- మొదటి పేజీ తరువాయి

కొత్త రహదారుల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఈ పథకం అమలుకు ముందు ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) 69శాతం ఉండగా.. ప్రస్తుతం 97 శాతానికి పెరిగిందన్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న పలువురు మహిళలను, పథకాన్ని సమర్థంగా అమలు చేస్తున్న ఆర్టీసీ సిబ్బందిని మంత్రులు సన్మానించారు. 200 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు ఆదా చేసుకున్న రూ.6,680 కోట్ల చెక్‌ను ప్రభుత్వం తరఫున ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో వైఎస్ సునీత భేటీ

2019 ఎన్నికల ముందు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆ కేసును సీబీఐ చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు ఓ కొలిక్కిరాలేదు. తన తండ్రి హంతకులకు శిక్ష పడేందుకు వివేకా కుమార్తె వైఎస్ సునీత సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం చేస్తున్నారు.

తాజాగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆమె ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా హత్య కేసులో నిందితులకు వీలైనంత త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2024 సెప్టెంబరులో కూడా సునీత, తన భర్తతో కలిసి ఏపీ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. తాజాగా మరోసారి తన తండ్రి హత్య అంశాన్ని చంద్రబాబు వద్ద ప్రస్తావించారు.

# మహిళల చిరునవ్వులతో, ప్రభుత్వం మనుగడ...

- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా..
- అన్ని సంక్షేమ పథకాలు మహిళలకె...
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 23,** మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు విద్యాచందన మరియు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో 6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారు అని తెలిపారు. మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్ మరియు రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..**

ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో 6680 కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.**

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు . మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు.

అనంతరం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిళా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు మరియు లబ్ధి చేకూరిన మహిళల కు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

- అధ్యక్ష కార్యదర్శులుగా బండారు అరుణ్ చందు , పాయం రవి వర్మ..
- 12 మందితో నూతన వర్గం ఎన్నిక.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 23,** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాచలం 12 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యులు జల సూత్రం శివరామ ప్రసాద్ గారు ప్రకటించారు. ఈ సమావేశం టీ చైతన్య గారి అధ్యక్షతన హరిత టూరిజం హెూటల్ నందు నిర్వహించారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే శివరాం ప్రసాద్ , రాష్ట్ర నాయకులు మరియు జిల్లా అధ్యక్షుడు ఎంవి ప్రసాద్ రావు , రాష్ట్ర నాయకులు పి కిషన్ రావు మరియు సీనియర్ న్యాయవాది నండూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భారత దేశంలోనే అతిపెద్ద సంఘమని 28 రాష్ట్రాల్లో ప్రస్తుతం న్యాయవాదుల సమస్యలపై సేవలందిస్తున్న అతిపెద్ద సంఘమని ఎప్పటికప్పుడు న్యాయవాదుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక న్యాయవాదుల సమస్యలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లవేళల న్యాయవాదులకు అండగా నిలిచిన ఏకైక సంఘం ఐలు అని సంఘమని అన్నారు. ఐలు సంఘం అనేది ఏ వర్గానికో ఒక కులానికి ఒక ప్రాంతానికి చెందింది కాదని న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే ఏర్పాటు చేసిన సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుష్పలత, యం,సంధ్యారాణి, ఎ అంజిలి కుమారి, కృష్ణవేణి, విద్యాధరి, భజన సతీష్ కుమార్, సింగారం మల్లేష్, ఉప్పు గౌతమ్ కుమార్, కొత్త మల్లేశ్వర రావు, ఎస్ మహేష్, బివి కార్తీక్, అరవింద్, సంద్ర భుపేందర్, కోరాడ శ్రీనివాస రావు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .

- వాజేడు మండల ప్రజలకు సూచించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు : గౌరరపు సర్వేశ్వరరావు
- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్: రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన రానున్న మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున వాజేడు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలను సూచించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నదులు, వాగులు, వంకలు, చెరువులు,కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్ల పైకి నీరు చేరే అవకాశం ఉన్నందున, కావునా కాలీ నడక మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఉధృతంగా ప్రవహించే ప్రదేశాల్లోకి వెళ్లి ప్రమాదనికి గురి కావద్దని,ముఖ్యంగా చేపల వేటకు వెళ్లే జాలార్లు వెళ్ళకూడదు, పశువులు కాయడానికి రైతులు వాగులు వంకల, పరిసర ప్రాంతాలకు వెళ్ళకూడదని సాధ్యమైనంత వరకు అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రావద్దు,అలాగే మండల ప్రభుత్వ అధికారులు నిత్యం మండలంలో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రజలకు కావలసిన సదుపాయాలు చేయాలనీ కోరారు.

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ యాదవ్
- కన్నుల విందుగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు
- విద్యుత్ కాలనీలో నిర్వహించిన ఊరేగింపులో పాల్గొన్న వై. మురళీకృష్ణ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 23:** ఆషాడ మాసం బోనాలు ఉత్సవాలను పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ విద్యుత్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు పల్లాటి హరీష్ నిర్వహించిన అమ్మవారి తొట్టెల ఊరేగింపు భక్తి కార్యక్రమం కన్నుల విందుగా కొనసాగింది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, అన్ని వర్గాల ప్రజలు బోనాల ఉత్సవాలలో పాల్గొని తమ దైవభక్తిని చాటుతారని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి యేటా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి బోనాల ద్వారా నైవేద్యాన్ని సమర్పించడం ద్వారా సకల శు భాలు కలుగుతాయని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటించడంతోపాటు తమ ఇష్ట దైవాన్ని కొలిస్తే మనశ్శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, నంద కిషోర్, చీపిరి సాయి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), గుండు అశోక్, బిలాల్, అష్రఫ్, చెర్క శివ, కొండ మల్లేష్, వినోద్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, పాండు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడ గ్రామంలో బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- రూ. 1.20 కోట్లతో 1.5 కిలోమీటర్ బిటి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన పనులు
- తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 23:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ నుంచి కేసారం వరకు రూ.1.20 కోట్ల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చెందాలి పూర్తిగా గ్రామాలు అనే సదుద్దేశంతో మోత్కూల గూడ గ్రామ నుండి కేసారం వరకు లింకు రోడ్డు చేయడం ద్వారా మోత్కల గూడ గ్రామ ప్రజలు, కేసారం గ్రామ రైతులు ఎన్నో రోజుల నుంచి రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ కి వెళ్లి రావడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. దిన స్థితిలో ఉన్న రోడ్డును బీటీ రోడ్డు గా మారుస్తున్నాము. అందులోనే భాగంగానే వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నాము.కావున మొట్టమొదటిగా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో బీటీ రోడ్డు పనులు శంకుస్థాపన చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోత్కూల గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీసేవ సేవలను సీఎస్సీ వి ఎల్ ఏ లకు ఇవ్వాలి.

- గ్రామీణ డిజిటల్ సేవల సమాఖ్య డిమాండ్
- మీసేవ సేవలను ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా వీఎల్ఎలకు అన్యాయం..
- వీఎల్ఎల కష్టాలను గుర్తించి ప్రభుత్వ పరిరక్షణ కల్పించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎస్సి విఎల్ఈ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)జూలై 23,** మీసేవ సిఎస్సి వి ఎల్ఏలకు రెండింటికీ సమాన అవకాశాలు కల్పించటం వలన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలకు డిజిటల్ సేవలను అందిస్తూ సీఎస్సీ వీఎల్ఎలు(విలేజ్ లెవల్ ఎంట్రప్రెనర్స్) ఎంతో సమర్థంగా పనిచేస్తున్నారు. గ్రామాల నుండి జిల్లాలకూ వెళ్లకుండానే పౌరులు నిత్యావసర డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, రేషన్, పెన్షన్, స్కాలర్షిప్, పాన్ కార్డు, వంటి ఎన్నో ప్రభుత్వ సేవలు పొందడానికి సీఎస్సీ కేంద్రాలు ప్రధాన వేదికగా మారాయి. కానీ, ఇటీవల మీసేవ కమిషనర్ తీసుకున్న నిర్ణయం ప్రకారం మీసేవ సేవలను ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా మాత్రమే ఇవ్వాలన్నది వీఎల్ఎలకు అన్యాయం చేయడం జరుగుతుంది. మీ సేవ సేవలు కూడా గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం కోసం పనిచేస్తున్న వీఎల్ఎలకు ఇవ్వడం వలన ప్రభుత్వానికి భారం తగ్గి, ప్రజలకు ఎక్కువగా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మీసేవ సేవలను సీఎస్సీ వీఎల్ఎలకు అందుబాటులోకి తీసుకువచ్చి వీఎస్ఏ కేంద్రాల ద్వారా అందించాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఒకే కేంద్రంలో అన్ని రకాల సేవలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలి. – వీఎల్ఎల కష్టాలను గుర్తించి ప్రభుత్వ పరిరక్షణ కల్పించాలి – గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ భారత్ లక్ష్య సాధనకు వీఎల్ఎలు మద్దతు.. –మీసేవ సేవలను వీఎల్ ఏలకు అప్పగించడం ద్వారా గ్రామీణ పౌరులు మరింతగా లబ్ది పొందతారు.ప్రభుత్వం వీఎన్ఏలకు న్యాయం చేయాలి సీఎస్సీ వీఎల్ఎలకు పూర్తి స్థాయి మీసేవ సర్వీసులు కేటాయించాలి. ప్రస్తుతం మీసేవ కమిషనర్ తీసుకున్న నిర్ణయం రద్దు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేసిన సందర్భంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సులభంగా సమర్థంగా ప్రభుత్వ సేవలు అందించడంలో సిఎస్సి వీఎల్ ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీఎల్ఏలు గత కొన్ని ఏళ్లుగా తమ సొంత పెట్టుబడులు పెట్టి గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేస్తూ ప్రభుత్వానికి తోడ్పడుతున్నారు. ఈ నేపథ్యంలో మీసేవ కేంద్రాల ద్వారా అందుతున్న అన్ని సేవలను సిఎస్సి వీఎల్ఎలకు కూడా కేటాయించి,వారు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేలా ప్రభుత్వం ప్రోత్సహిం చాలి. –ఒకవైపు మీసేవ, మరోవైపు సిఎస్సి వీఎన్ఏలు రెండింటికీ సమాన అవకాశాలు కల్పించటం వలన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే ప్రజలకు మరింత విస్తృతంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయి –మనం కోరేది స్పష్టంగా మీసేవ సర్వీసు లను సిఎస్సి వీఎల్ లకు పూర్తిగా ఇవ్వాలి. –వీటి నిర్వహణకు అవసర మైన సాంకేతిక మద్దతు, శిక్షణ సౌకర్యాలను ప్రభుత్వం సమకూర్చాలి గ్రామీణ డిజిటల్ భారత్ను ముందుకు తీసుకెళ్ళాలంటే సిఎస్సి వీఎల్ఎ లతో మీసేవను కలిపి, ఒకే దరిమిలా సేవలు అందించడం తగిన మార్గం అవుతుందని సిఎస్సి వీఎల్ ఏల , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సి ఎస్ సి వి ఎల్ ఈ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ (టేకులపల్లి మండలం)ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు

# దాతృత్వం చాటుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

## మృతుడు లింగాల వరదరాజు కుటుంబానికి 5000వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జూలై23** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన లింగాల వరదరాజు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి లింగాల వరదరాజు కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్ సమక్షంలో మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా దాసరి గణేష్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే ఆపద్బాంధవుడు మంచి మనసున్న వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, దాసరి శేఖర్, ఊదరి శివశంకర్, బద్రి మధు తదితరులు పాల్గొన్నారు.



## ఆ 16 మందిని మున్సిపల్ కార్మికులుగా గుర్తించండి

- ఇందిరమ్మ ఇండ్లపై సమగ్ర సర్వే నిర్వహించాలి
- కార్పొరేటర్ బిజి క్లెమెంట్



**సి కె న్యూస్ ప్రతినిధి:** మున్సిపాలిటీలో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న 16 మంది కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో క్లెమెంట్ మాట్లాడుతూ అవుటసోర్సింగ్ పద్దతిలో దీనిని తీసుకోవాలని క్లెమెంట్ సూచించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్లెమెంట్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. క్లెమెంట్ ఈ మేరకు తీర్మానం ప్రవేశపెట్టగా -సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 16 మంది కార్మికులను మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించనున్నట్లు మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంయుక్తంగా ప్రకటించారు. క్లెమెంట్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కుటుంబాలు నివాస స్థలాలు లేక చిన్న చిన్న ఇండ్లలో మగ్గుతున్నాయని ఆ ఉన్న కొద్ది స్థలాన్ని సాకుగా చూపి ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేయడం సబబు కాదన్నారు. కార్పోరేటర్లను సంప్రదించకుండానే ఇందిరమ్మ కమిటీలు నిర్ణయం చేయడం -ఇబ్బందికరమైన పరిస్థితి అని అధికారులు లబ్దిదారుల ఎంపిక సమయంలో కార్పొరేటర్లతో సమన్వయం చేసుకోవాలని క్లెమెంట్ డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖమ్మం కార్పోరేషన్లో పనిచేసే మున్సిపల్ కార్మికులకు వాన నుండి రక్షణ పొందేందుకు రెయిన్ కోట్, బూట్లు నాణ్యమైనవి సరఫరా చేయాలని తెలిపారు.

**-ఏఐటియుసి కృతజ్ఞతలు :**

16 మంది కార్మికులను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించేందుకు కృషి చేసిన బిజి క్లెమెంట్తో పాటు మున్సిపాలిటీలో వివిధ రాజకీయ పక్షాల ఫ్లోర్ లీడర్లకు ఏఐటియుసి కృతజ్ఞతలు తెలిపింది. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు నేతృత్వంలో బిజి క్లెమెంట్, కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ లకు ఏఐటియుసి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో గుడ్ల మహేష్, వేముల హరీష్, వెంకటేశ్వర్లు, మహేష్, బత్తిని శివకృష్ణ, గురుమూర్తి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూలై 23:** ధర్మోజీగూడెం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లింగాల వర్ధ రాజు కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో అకాల మరణం చెందారు. బుధవారం వారి కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, మాజీ వార్డు సభ్యులు వల్లబోతు భాస్కర్, సీనియర్ నాయకులు దాసరి కిష్టయ్య, ఊదరి పోచయ్య, బట్టు ముత్యాలు, ఊదరి సోమయ్య యువజన కాంగ్రెస్ నాయకులు డాకోజీ సతీష్, వల్లబోతు నరేష్, ఐత రాజు శ్రీకాంత్, జంగం సందీప్, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి కి బి వి కె సేవలు గొప్పవి




**సి కె న్యూస్ ప్రతినిధి:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బోడేపూడి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ తెలిపారు బుధవారం బి వి కే ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు ఉచితంగా మిత్ర ఫౌండేషన్ ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడం విద్యార్థులు ఉద్యోగాలు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి నామమాత్రపు ఫీజు తో హాస్టల్ వసతి గ్రంథాలయం కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలతో బి వి కే సేవలు అమోఘమని ఆయన తెలిపారు బి వి కె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బి వి కే కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు సమాజ సేవలో భాగంగా అంకితభావంతో చేస్తున్న కృషి ఫలితంగా బి వి కే కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని మహిళలకు నాలుగు నెలలపాటు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడంలో సభ్యుల కృషి ఘనమన్నారు బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందించడంలో దాతల ఆర్థిక సహకారం కూడా కారణం అన్నారు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కే హిమబిందు సభలో ప్రసంగిస్తూ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు స్త్రీలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు సభలో పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యదర్శి కే నాగేశ్వరరావు టి పి ఎస్ కే జిల్లా కార్యదర్శి పి ఝాన్సీ ఎన్ గోవిందరావు వి వీరభద్రం ఎస్.కె అఫ్జల్ మియా జీ రామారావు టి వెంకట్రావు జాన్ బి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యతకు నమ్మకానికి కేరాఫ్...ఆటో ప్రో షోరూమ్..

- ఖమ్మంలో కార్ ఇన్ ఆటో మార్ట్ సంస్థతో శ్రీకారం చుట్టి.. వినియోగదారుల సౌలభ్యం కోసమే అందుబాటులోకి ఆటో ప్రో సేవలు..
- వాణిజ్య వ్యాపారాలలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం సిటీ..
- సంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను అభినందించిన మంత్రి తుమ్మల..



**సి కె న్యూస్ ప్రతినిధి:** వాణిజ్య, వ్యాపారాల రంగాలలో మెట్రో పాలిట నగరాలకు దీటుగా ఖమ్మం సిటీ నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. బుధవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఆటో ప్రో కార్ యాక్సరీస్ నూతన షో రూమ్ మంత్రి తుమ్మల ప్రారంభించి మాట్లాడారు.. వినియోగదారుడు తన కారు కొనుగోలు చేస్తే గత 15 ఏండ్ల క్రితమే విజయవాడ హైదరాబాదు నగరాలకు వెళ్లి కారు లోపల విడిభాగాలు, యాక్సరీస్ ఇతర ఖరీదైన వస్తువుల కొనుగోలు కోసం పొరుగు రాష్ట్రమైన విజయవాడ, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేవారని, వినియోగదారుల సౌలభ్యం కోసంకార్ ఇన్ ఆటోమార్ట్ సంస్థల అధినేత మహమ్మద్ అజీమ్ అనేక షోరూం లను స్థాపించి, వందలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వినియోదారుల ఆర్థిక వ్యయ, సమయభావనలకు చెక్ పెట్టారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు..

ఆటో ప్రో సంస్థ, యువర్ కార్.. అవర్ ఫ్యాషన్... అనే ట్యాగ్ లైన్ తో మార్కెట్లోకి నూతన షో రూమ్ ను అందుబాటులోకి తెచ్చిన సంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. తొలుత రిబ్బన్ కట్ చేసి షో రూమ్ ను ప్రారంభించగా, షోరూమ్ అధినేతలు మంత్రి తుమ్మలను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు..

అనంతరం షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ... 2013 నుంచి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా తమ షోరూంను ప్రారంభించి సేవలను అందిస్తూ వస్తున్నామని, అప్పటి నుంచి 2023 వరకు ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా మేము షోరూం నిర్వహించామని, కార్ ఇన్ ఆటో మార్ట్ ను ఒక బ్రాండ్ వలె నేటి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉన్నామని, వినియోగదారుల సేవల లభ్యతతో తాము తమ బ్రాంచులను విస్తరింప చేసుకోవడం జరిగిందని, అందుకు వినియోగదారులకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని ఆయన అన్నారు. ఎస్ ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ ఎదుట ప్రాంతం నుంచి తమ షో రూమ్ ను శ్రీ శ్రీ సర్కిల్ కు మార్చడం జరిగిందని, వినియోగదారులకు సేవ చేయాలని ఆలోచనలతోనే మరల ఖమ్మం బై పాస్ రోడ్ వద్ద చెన్నై షాపింగ్ మాల్ ఎదుట మరో ఆటో ప్రో షో రూమ్ ను మంత్రి తుమ్మల చేత ప్రారంభించుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ఈ ప్రాంతంతో మాకు ఉన్న అనుబంధాన్ని తిరిగి గుర్తు చేసుకుంటూ.. తమ సేవలంజ్ పునరుద్ధరించాలనే ఆలోచనతో షోరూంను ప్రారంభించామని తెలిపారు.. ముఖ్యంగా ఘట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలనీ, వీడియోస్ కాలనీ, రమణగుట్ట, రాపర్తి నగర్ , మామిళ్ళగూడెం, ఏరియా లలో తమకు కస్టమర్ సపోర్ట్ ఉందని, అందుకే ఇదే ప్రాంతంలో మిడిల్ పాయింట్ వలె ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో ఈ షో రూమ్ లో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. వినియోగదారుల సపోర్ట్ తోనే వారికి సేవ చేసే భాగ్యం మాకు కలగడం సంతోష దాయకమన్నారు.

ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ఆలియా షౌకత్ అలీ, రోహిణి, మిక్కిలినేని మంజుల, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, రాపర్తి శరత్, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్, పారుపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ పులిపాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, చోటబాబా, ముస్తఫా, నసీమ్, వసీం, తహసీన్ అలీ, అంజద్ అలీ, . మజిత్, ఎం.ఎ. వాహేద్, సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, జానిపాషా, తెరాస నేత ఎం డి ఖమర్, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత ఇర్షద్, నాసర్ భాయ్, అస్వాన్, ఖదీర్, కాంగ్రెస్ నాయకులు సలీం,జర్నలిస్ట్ అంజద్, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు




- స్ఫూర్తిని నింపిన జిల్లా మహాసభలు
- శత వసంతాల ముగింపు సభకు భారీ ఏర్పాట్లు
- సిపిఐ జిల్లా కోశాధికారిగా కె. శ్రీనివాస్
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమం అమలుకు నిరంతర పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలో నిర్ణయించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పాలక వర్గాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు మధిరలోని పోటు ప్రసాద్ నగర్ లో జరిగిన సిపిఐ మహాసభ వివరాలను వెల్లడించారు. కార్యదర్శి, సహాయ కార్యదర్శితో పాటు పార్టీ కోశాధికారిగా కార్యాలయ కార్యదర్శి కె.శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. 314 గ్రామశాఖలకు ప్రాతినిథ్యం వహిస్తూ 621 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఇందులో 72 మంది మహిళా ప్రతినిధులు ఉన్నారని మొత్తం ప్రతినిధుల్లో 50 శాతానికి పైగా యువత ఉండటం కమ్యూనిస్టు ఉద్యమంలో యువత భాగస్వామ్యం పెరగడం శుభ సూచకమన్నారు. 91 మందితో కౌన్సిల్ను ఏకగ్రీవంగా ఎన్నుకుని పార్టీ ఐక్యతను దాటామని ఆయన తెలిపారు.

మహాసభలలో మొత్తం 38 తీర్మానాలను ఆమోదించామని ఆ తీర్మానాల అమలుకు పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం జరగడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని అదే సమయంలో భములు కోల్పోతున్న రైతుల పరిహారం విషయంలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు మార్కెట్కు అనుగుణంగా భూములకు 2013 ఆర్ఆర్ చట్టం ప్రకారం ప్యాకెజీ ఇవ్వాలని లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూనే మిగిలిన ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించిందని ఇందు కొరకు పార్టీ నిర్ణయానికి అనుగుణంగా కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి లో తులం బంగారం, ఆసరా పింఛన్ రూ.4వేలకు పెంపు, రూ. 2,000 నెల నెల ఖాతాల్లో జమ చేసే పథకాలను అమలు చేయాలని ముఖ్యంగా రెండు లక్షల లోపు రుణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, రైతు భీమా, పంటల భీమా పథకాలను అమలు చేయాలని మహాసభ తీర్మానించింది. జిల్లాల విభజన తర్వాత అవశేష ఖమ్మం జిల్లా వ్యవసాయ ప్రధాన జిల్లాగా మారిందని ఇక్కడ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని మహాసభ డిమాండ్ చేసిందని పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ యువతను సమీకరించి పోరాట కార్యక్రమాన్ని చేపడతామని సురేష్ తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ డిమాండ్ చేయడంతో పాటు బిసిలకు 42 శాతం రిజర్వేషన్, వక్ఫ్ చట్ట సవరణ, ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాల పెంపు, కనీస వేతన చట్టం అమలు. 282 జీవో రద్దు తదితర విషయాలపై చర్చించి తీర్మానాలను చేయడం జరిగిందని మహాసభలో ఆమోదించిన తీర్మానాలకు అనుగుణంగా పోరాటం చేయటం జరుగుతుందన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని భవిష్యత్తులో జర్నలిస్టులు జరిపే ఆందోళనకు పూర్తి మద్దతు నివ్వాలని మహాసభలో తీర్మానించడం జరిగిందని సురేష్ తెలిపారు. సిపిఐ శత వసంత సంబరాల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో జరుగుతున్న బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుంచి లక్ష మందిని సమీకరించాలనే లక్ష్యాన్ని తీసుకున్నట్లు సురేష్ తెలిపారు. సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి మాట్లాడుతూ మహాసభలో తీసుకున్న కార్యాచరణకు అనుగుణంగా కార్యక్రమాలు తీసుకుని క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల కమలాకర్, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలు

- అతిథులుగా మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల
- హాజరు కానున్న విరాత్ అలీ, రాంనారాయణ




**సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరగనున్నాయి. ఖమ్మం జిల్లా నలు మూలల నుండి జర్నలిస్టులు ఈ మహాసభకు హాజరుకానున్నారు. 650 మంది జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తూ 450 మంది జర్నలిస్టులు ప్రతినిధులుగా హాజరుకానున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా, సత్తుపల్లి శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లు హాజరుకానుండగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.

-విరాత్అలీ, కె. రాంనారాయణ లు హాజరు కానున్నారని తెలిపారు. మహాసభల్లో అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాల సమస్య, హెల్త్ కార్డులు, రైల్వే పాసుల పునరుద్ధరణ, జర్నలిస్టులకు పింఛన్, భద్రత, ఇండ్ల స్థలాల సమస్య, వేతన చట్టం అమలు తదితర -విషయాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ. రవీంద్రశేషు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగో పాల్, కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు లు -హాజరుకానున్నారని వనం, ఏనుగు వెంకటేశ్వరరావు లు తెలిపారు. మహాసభలకు సంబంధించి ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

## తెలంగాణ రాష్ట్ర డాడీ లంబాడి సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా డుంగ్రోత్ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సి కె న్యూస్ ప్రతినిధి:** డాడీ లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎల్.ఎచ్.ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం నగరానికి చెందిన డుంగ్రోత్ శేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈఎన్నిక హైదరాబాద్ బంజారాహిల్స్ లోని డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఎన్నుకున్నారు. డుంగ్రోత్ శేఖర్ గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో సంఘం కోసం సమాజం కోసం నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు తనవంతు సేవ చేస్తున్నందుకు డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ తెలిపారు తనపై నమ్మకం తో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకు సాకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులైన రుడావత్ రఘు నాయక్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని డుంగ్రోత్ శేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఖమ్మం జిల్లాలోని లంబాడిల సమస్యలపై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి

- మాజీ మంత్రి టీబీజీకేఎస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్



సి కె న్యూస్ ప్రతినిధి
సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, టీబీజీకేఎస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సానుకూలంగా స్పందించారు.
బుధవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ కు వివరించారు.
సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు.
సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు..
పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.
సింగరేణి సంస్థ మునుగడకు అభివృద్ధికి దోహదపడే పలు ఇతర రంగాలపై దృష్టి పెడుతున్నట్లు సింగరేణి సిఎండి వివరించారు. కార్మిక సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ఉత్పాదకత పెంచుకోవాలని వివరించారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా చెల్లించాలని ప్రతిపాదించగా ఆయన గతం కంటే ఎక్కువ లాభాలే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి పాల్గొన్నారు

## ములుగు లో ఘనంగా మహాలక్ష్మీ సంబురాలు

- ఉచిత బస్సు ప్రయాణ సంబురాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క
- మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించిన ప్రజా ప్రభుత్వం
- ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ములుగు బస్టాండ్ కు చేరుకున్న సీతక్క
- ప్రయాణ సమయంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ అనుభవాలు తెలుసుకున్న సీతక్క
- ములుగు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ప్రయాణికులకు స్వీట్లు తినిపించి సంబురాలు నిర్వహించారు
- ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేసిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం



సి కె న్యూస్ ప్రతినిధి:ఉచిత బస్సు ప్రయాన్ని అమలు చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళా ప్రయాణికుల తరుపున మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ప్రయాణ భారం లేకండా మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు పూర్తి చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత ప్రయాణంతో రూ.6700 కోట్లు వారికి ఆదా అయ్యిందని..ఆ మొత్తాన్ని ఆడబిడ్డల తరుపున ప్రభుత్వమే ఆర్టీసికి చెల్లించిందన్నారు. మహిళల విజయాలను జీర్ణించుకోలేక ఉచిత ప్రయాణాన్ని బీఆఎస్ నేతలు అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని...అందుకే ఉచిత ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాలు, రూ.500 కే వంట గ్యాస్, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తున్నట్లు చెప్పారు. ములుగులో ఆదునాతన బస్టాండ్ ను నిర్మణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం, చుట్టుపక్కల ప్రాంతాలకు భక్తులు, పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నందున..బస్సు సర్వీసులను పెంచాలని అధికారులకు సూచించారు. అయితే మంత్రి సీతక్క తన హెూదాను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణికురాలిగా ప్రయాణించి..మహిళలు, ఆర్టీసీ బస్సు, కండక్టర్ తో మాట్లాడి ఉచిత ప్రయాణంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మంత్రి తమతో పాటు ప్రయాణించి, అప్యాయంగా పలకించడంతో మహిళా ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# సహకారం అందిస్తా.. సంబరాలు చేయిస్తా..

- ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబరాలు..
- ఆర్టీసీ కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చిస్తా
- షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించా
- బస్సు లేని గ్రామాలకు బస్సులు నడపాలని అధికారులకు సూచన..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారు
- షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం
- ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రం



సి కే న్యూస్ షాద్ నగర్:జులై 23:ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు ఓ సోదరుడిలా అండగా ఉంటా.. వారిచేత ఎన్నెన్నో సంబరాలు చేయిస్తా.. కానీ మా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సులు నడపండి.. అదే మీరు నాకు ఇచ్చే కానుక.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ ఆర్టీసీ శాఖ సంబరాలలో అధికారులకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన ఆర్టీసీ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ డిపోలను సంబరాలు చేసే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల ఆధ్వర్యంలో ఇది సాధ్యపడిందని అన్నారు. తెలంగాణ పోరాటంలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర మర్చిపోలేనిదని, కానీ గత ప్రభుత్వం వాళ్ల సంక్షేమాన్ని మరిచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని స్పష్టం చేశారు. నిత్యం ప్రయాణికుల మధ్యన ఉంటూ వారితో కలిసి ప్రయాణించే డ్రైవర్లు, కండక్టర్లు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని పేర్కొన్నారు. గతంలో వారి సమస్యలు వింటే బాధగా ఉండేదని, ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేని స్థాయికి గత ప్రభుత్వం వారిని దిగజార్చిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అలాంటి పరిస్థితి ఉండదని కార్మికుల సమస్యలు, టి ఎ లు డీఎల వంటివి అసెంబ్లీలో చర్చించి సాధించేందుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల కళ్ళల్లో సంతోషం.. ఇళ్లల్లో భోగభాగ్యాలే తన లక్ష్యమని అన్నారు. మాయమాటలు చెప్పే పార్టీల ఎత్తుగడలకు లొంగవద్దని గత ప్రభుత్వం ఆర్టీసీకి ఏం చేసింది, ప్రస్తుత ప్రభుత్వం ఏం చేస్తుంది అన్నది ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు ఏమున్నా తనతో చెప్పాలని కోరారు. అయితే ఆర్టీసీ కి నిరంతరం తను అండగా ఉంటానని, అందుకు ప్రతిఫలంగా ఆర్టీసీ అధికారులు తాను కోరిన ఐదు నుంచి పది గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. మంత్రి పున్నం ప్రభాకర్ ఆర్టీసీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆర్టీసీ సంస్థ ఎవరు ఊహించని స్థాయికి వెళు తుందని అన్నారు. షాద్ నగర్ ఆర్టీసీ డిపోలో 53 బస్సులు కొత్తవి తీసుకువచ్చానని, నియోజకవర్గంలోని 300 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవాలని కోరారు. రాష్ట్రంలోని 97 డిపోలలో 341 బస్టాండ్ల ద్వారా 6700 కోట్ల ఆదాయాన్ని ఆర్టీసీ యేటా పొందుతుందని వివరించారు. షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించానని ఎమ్మెల్యే వివరించారు. షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారనీ, షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం లభించిందని పేర్కొన్నారు.తెలంగాణ వస్తే తమ జాతకం మారుతుందని నమ్మి ఆర్టీసీ కార్మికులు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమంలో పాలుపంచుకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా దిగజార్చందని, కార్మికులను కంటతడి పెట్టిందని ఆరోపించారు. ఆర్టీసీ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలపైన ప్రత్యేక దృష్టి పెట్టిందని, ముఖ్యంగా మహిళా సాధికారికతకు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపుదాల్చిదని గుర్తు చేశారు. పథకాలు అన్నింటిలో మహిళలపై ప్రాధాన్య ఇవ్వడానికి కారణం వారి పొదుపు గుణమని అన్నారు. మగవారి చేతిలో డబ్బులు ఉంటే విలాసాలకు ఖర్చు చేస్తారని, అదే ఆడవాళ్ళు అయితే ఇంటికే వాటిని వినియోగిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దిగజారిపోయిన జీవితాలకు కొత్త వెలుగులు పంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంబరాలలో ఉచిత బస్సు సౌకర్యంపై నిర్వహించిన అనేక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా పలువురు మహిళలకు ఆర్టీసీ తరఫున శాలువాలతో సన్మానించి జ్ఞాపికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష, మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, అర్జున్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్, పురుషోత్తం రెడ్డి, అందే మోహన్, అనిల్ కుమార్, మహిళాలు తదులు పాల్గొన్నారు..

## ములుగు లో భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించిన మంత్రి సీతక్క



- గత అనుభవాల నేపథ్యంలో స్వయంగా కార్యచరణలోకి దిగిన మంత్రి సీతక్క
- గుండ్లవాగు, జలగలంచ వాగుల వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క
- ప్రజలను అప్రమత్తం చేయాలని ములుగు, మహబూబాబాద్ కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశాలు
- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు

సి కె న్యూస్ ప్రతినిధి:ములుగు జిల్లా పరిధిలోని పసర–తాడ్వాయి మార్గ మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద పరిస్థితిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్వయంగా పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా, ప్రత్యేకంగా ములుగు జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా అధికారులు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలను ముందుగానే హెచ్చరించాలనే ఆదేశాలు ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. ప్రజలకు తక్షణ సమాచారం అందించేందుకు ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే ఆ నంబర్‌కు కాల్ చేయాలని ప్రజలను ఆమె కోరారు. విద్యుత్ తీగలు పడిపోయిన చోట రైతులు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ షాక్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రతల్లు పాటించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లోద్దని విజ్ఞప్తి చేశారు.
గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి, అటువంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కింది స్థాయి అధికారులతో సమన్వయంగా మానిటరింగ్ చేయాలని ఆమె ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 5 గ్రామాలకు నక్షా మ్యాప్‌లు ఖరారు

**సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సి కె న్యూస్ ప్రతినిధి: రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు 5గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వే విజయవంతంగా పూర్తి కావడంతో వీలైనంత త్వరితగతిన గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపు ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ , సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి మంత్రి సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు పట్టించుకోకుండా ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం వీటికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్దతుల్లో సర్వే నిర్వహించామన్నారు.
నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.ఈ 5గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు.
భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని, ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందన్నారు. ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ,వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి , 5గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి అధ్యక్షుడు వైఖరి మార్చుకోవాలి

గుమ్మ రోశయ్య యాదవ్ డిమాండ్



సి కె న్యూస్ ప్రతినిధి : స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ క్యాబినెట్ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం వద్దకు ఆమోదం కోసం పంపితే ఆ బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు రామచందర్ బిజెపి అధిష్టానం పై ఒత్తిడి తెచ్చి బిల్లును అమలు చేయించాల్సింది పోయి, దానికి విరుద్ధంగా మాట్లాడడం బీసీలను అవమానించడమేనని ఇటువంటి వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని చిత్తశుద్ధితో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వం వెంటపడి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీని బీసీలందరూ విస్మరించి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, యూత్ జిల్లా అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, నాయకులు జవాజి వీరబాబు, గోసు ఉపేందర్, గుమ్మ నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐలు




సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)జూలై 23,ఇల్లందు, టేకులపల్లి సిఐలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. టేకులపల్లి నుంచి బదిలీ ఐన తాటిపాముల సురేష్ ఇల్లందు ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించగా, ఇల్లందు నుంచి టేకులపల్లికి బదిలీ పై వచ్చిన సీఐ బత్తుల సత్యనారాయణ, సురేష్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఇరువురు శుభాకాంక్షలు తెలుపుకొని , మర్యాద పూర్వకంగా ఉన్నతాధికారులను కలిశారు.

# పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
- ప్రతి పథకం మహిళల పేరు నే అందిస్తున్నాం
- వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి
- ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ మంజూరు చేస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**సి కె న్యూస్ ప్రతినిధి:**రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మంగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.

బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.

మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు.

60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు

జిల్లా పౌరసరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి,

డి సి ఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రతి చెరువులో వేసవి కాలంలో కూడా నీళ్ళు నింపుతాం
- అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సి కె న్యూస్ ప్రతినిది:**లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు.

రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు.

గత ఖమ్మం అర్బన్ ప్రాంతాన్ని రఘునాథపాలెం మండలం ప్రత్యేకంగా తాను ఏర్పాటు చేశానని, 33 చెరువులకు ఎత్తిపోతల పథకం నుంచి నీరు తీసుకుని వచ్చానని, మిగిలిన ప్రాంతాలకు కూడా నీరు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

నాగార్జునసాగర్ నుంచి నీరు రేపు విడుదల చేస్తున్నామని అవసరమైన చెరువుకు నీరు మళ్లించే అవకాశం ఉందని అన్నారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు.

పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. 10 కిలోమీటర్ల దూరంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, రైతుల పొలాల వద్దకే వచ్చి పంట కొనుగోలు చేస్తారని మంత్రి తెలిపారు.

పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి కోరారు.

పిల్లలు మంచి చదువులు చదివేందుకు రఘునాథపాలెం మండలంలో అద్భుతమైన పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్వామినాథన్ సంస్థ ద్వారా పాఠశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను స్థానికంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మన పిల్లలు చదువుకొని ఉన్నత స్థితికి వెళ్తే మనం నిశ్చింతంగా ఉండవచ్చని అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి చదువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి సూచించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. పామాయిల్ పంటను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే దిశగా నిర్విరామ కృషి చేస్తున్నారని అన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా 3992 రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, రఘునాథపాలెం మండలంలో 980 కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు.

అనంతరం మంజూరైన నూతన రేషన్ కార్డులను గ్రామంలోని మహిళలకు అందజేశారు.

అంతకుముందు మహిళలు కోలాటం, బంజార నృత్యం చేస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆత్మ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ కమిటీ చైర్మన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నూతన సిఐ ని కలిసిన టిప్పర్ అసోసియేషన్ నాయకులు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) జూలై 23,**ఇల్లందు డివిజన్ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహా రావు ఆధ్వర్యంలో ఇల్లందు పోలీస్ స్టేషన్ నూతన సి ఐ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన తాటిపాముల సురేష్ కి మర్యాద పూర్వకంగ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు . శాలువతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిప్పర్ అసోసియేషన్ ఇల్లందు డివిజన్ ఉప అధ్యక్షులు , ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ , ప్రధాన కార్యదర్శి ఆరవ వెంకటేష్, దమ్మాలపాటి ప్రసాద్, ఊరుకొండ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మీ ఇంటికి మీ ఎమ్మెల్యే

- పెనుబల్లి మండలంలోని 23 గ్రామాల్లో పర్యటించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సి కె న్యూస్ ప్రతినిధి:**పెనుబల్లి మండలంలోని లంకపల్లి, పెనుబల్లి, రామచంద్రరావు బంజర,మండలపాడు,ఎర్ల బంజర, గౌరారం,భువనపాలెం, లింగగూడెం,గంగదేవిపాడు, తాళ్లపెంట,బ్రమ్మాలకుంట, కరాలపాడు,టేకులపల్లి, బయ్యాన్నగూడెం,తుమ్మలపల్లి, కుప్పెనకుంట్ల,పాత కుప్పెనకుంట్ల,ముత్తగూడెం, తెలగరం,కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం,ఎస్ బి తండా, కొండ్రుపాడు గ్రామాల్లో లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు మొత్తం 41 చెక్కులు గాను 11,43,000 రూపాయలు విలువ గల చెక్కులు మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు 14 గాను 14,01,624 రూపాయలు విలువ గల చెక్కులు ఇంటి, ఇంటికి వెళ్లి సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పంపిణి చేశారు

ఆడబిడ్డ పెళ్లిచేసిన తల్లిదండ్రులు ఆర్థిక చేయూత కింద పెళ్లయిన కొద్ది రోజులకే వారి ఇంటికి వెళ్లే కళ్యాణ లక్ష్మీ చెక్కులు వారి తల్లిదండ్రులకు అందిస్తున్న ఎమ్మెల్యే , స్వయంగా ఎమ్మెల్యేనే వచ్చి చెక్కులు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.

లబ్ధిదారులకి కల్యాణ లక్ష్మి చెక్కులు మరియు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇచ్చుకుంటూ వారి ఆరోగ్య, కుటుంబ బాగోగులు తెలుసుకొని వారి సమస్యలు వినీ వారి ఇంట్లోనే వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది.

మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను భావించి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన మీకు ఎప్పుడు తోడుగా ఉంటానని, మీ ప్రతి కష్టసుఖాల్లో నేను తోడుగా ఉంటానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలని ప్రజలకు వివరిస్తూ, స్థానిక నాయకులకి కూడా వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు.

మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా మీరు ఫోన్ చేస్తే పని చేసి పెట్టే బాధ్యత నాది అని ప్రజలకు చెప్పి వారి గుండెల్లో మనోధైర్యాన్ని నింపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి గారు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వానాద్,సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారామారావు, చిన్న స్వామి, మాధవ రెడ్డి, చీకటి రామారావు,కిషోర్ పోతురాజు, జీవన్, సతీష్ మరియు పెనుబల్లి మండలం అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళ లు, ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా అధికారులు ప్రత్యేక అధికారులుగా నియమించి, వారానికి ఒకసారి సంక్షేమ హాస్టళ్ళ తనిఖీకి ఆదేశాలు
- ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లలో భోజన నాణ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.

జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్డు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

సంక్షేమ హాస్టళ్ళలో భోజనం, వసతి పర్యవేక్షణ కు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా కేటాయించామన్నారు. ప్రత్యేక అధికారులు, వారి పరిధిలోని సంక్షేమ హాస్టళ్లలో ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడి ప్రాంగణంలో పాటిస్తున్న పారిశుద్ధ్య చర్యలు, పిల్లలకు వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యత, త్రాగునీటి సరఫరా, వంట ప్రదేశం పరిసరాలు, కిచెన్ రూమ్ లో పరిశుభ్రత, మెనూ ఎలా పాటిస్తున్నారో వంటి పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కరెంటు స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయండి.



**దేవనకొండ సీకే న్యూస్ ప్రతినిధి**మండల కేంద్రంలో 9వ వార్డు కాలనీలలో కరెంటు స్తంభాలు,వీధిలైట్లు లేక పురవీధులు అంధకారంలో మగ్గుతున్నాయి. అని కాలనీవాసులు చాంద్ భాషా పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల ముందు వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రాత్రిపూట ప్రజలు సంచరించాలంటే పాముల బెడదతో బెంబేలెత్తుతున్నారని ఇప్పటికైనా అధికారుల స్పందించి ఇండ్ల ముందు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## శాంతి సేన రైతు సంఘం వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.



**నర్సంపేట సీకే న్యూస్ ప్రతినిధి:** స్థానిక నర్సంపేట పట్టణంలోని శాంతి సేన రైతు సహకార సంఘం వారు. ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పీసీసీ సభ్యులు పెండం రామానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అజర హాస్పిటల్ యాజమాన్యం,కే, రాజేశ్వరరావు, డా: ప్రశాంత్ లింగాల, డా: వివేక్ నరసింహ, డా : నీరజా పొన్నాల డా : మౌనిక చిలువేరు,వారి సౌజన్యంతో .. వైద్య పరీక్షలు బీపీ, షుగర్, ఈసీజి మొదలగు వైద్య సేవలు పట్టణంలోని దాదాపు 300 మంది పైగా అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మోహన్ రావు, శాంతి సేన రైతు సహకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు చిలువేరు కుమార్ స్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, చింతల సాంబరెడ్డి, తవుటి వెంకటనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నామాల సత్యనారాయణ, గందె శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... ఉచిత హెల్త్ క్యాంపుకు సహకరించిన అజర హాస్పిటల్, యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రజలకి తెలియకుండా ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని.ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని మానవత దృక్పథంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య సేవలో అత్యధికంగా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం జరిగింది, వైద్య పరీక్షలకు వచ్చిన వారికి ఉచితగా మందుల పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. సంబంధిత డాక్టర్లకి ప్రత్యేక కృతజ్ఞతలు శాంతి సేన రైతు సహకార సంఘం వారు అందిస్తున్నామని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి.. అజర హాస్పిటల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ విక్రమ్, రాజశేఖర్, రాజ్ కుమార్, వెన్నెల, హాస్పిటల్ సిబ్బంది శ్రీలత, జ్యోతి, జానవి, మనిషా, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్‌కు జల హారతి.



**దేవనకొండ సీకే న్యూస్ ప్రతినిధి**మండల పరిధిలోని గుండ్లకొండ వద్ద ఉన్న పంప్ హౌస్‌కు జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాల్మీకి ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొని హారతి ఇచ్చారు. కాలువలకు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నీటి విడుదలపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, బత్తిన ఉచ్చిరప్ప, రామారావు, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సులతో యువతకు ఉపాధి భరోసా.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- టాటా సంస్థ భాగస్వామ్యంతో సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ
- ఖమ్మం ఐటిఐ లలో ఏటిసి కేంద్రం ఏర్పాటు
- నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ
- నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు
- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి**

ఏ.టి.సి. కోర్సులతో యువతకు ఉపాధి భరోసా లభిస్తుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలను ఏ.టి.సి. లుగా అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, ఖమ్మం జిల్లాలో ఉన్న ఐటిఐ టేకులపల్లిలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఏటీసీ సెంటర్ లో నూతనంగా 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించగా, 128 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో మన జిల్లాలో ఏటీసీ సెంటర్ లో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ లో 37 సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ లో 28 సీట్లు, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 18 సీట్లు ఖాళీగా ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 22 సీట్లు, అడ్వాన్సుడ్ సి.ఎన్.సి. మిషనింగ్ టెక్నీషియన్ లో 13 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 10 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.

ప్రభుత్వ ఐటిఐ ఖమ్మం లో అడ్మిషన్ కొరకు %ఠఅ. ˉవశ్రీఖఅస్త్రుఖఙ.స్త్రశీజ. ఱఅ% అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ తెలిపారు.

నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.

కొంతమంది మహిళలు మధ్యలోనే చదువు మానేస్తున్నారని, డ్రాప్ ఔట్ స్టూడెంట్ లను గుర్తించి వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నామని, మహిళలకు సంబంధించి ఐటిఐ లో డ్రెస్ మేకింగ్, కంప్యూటర్, స్మార్ట్ అగ్రికల్చర్ లాంటి ఏడాది కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, కోర్సు కాల పరిమితి తక్కువగా ఉన్నందున చదువు మధ్యలో మానేసిన వారికి ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సు అనంతరం రోబోటిక్ టెక్నీషియన్, డిజిటల్ మ్యానుఫ్యాక్చర్ ఇంజనీర్, ఆటోమేషన్, పారిశ్రామిక రంగాల్లో నైపుణ్య సిబ్బందిగా రాణించవచ్చని అన్నారు. మ్యానుఫ్యాక్చ రింగ్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సు అనంతరం ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఔషధ, ఆహార శుద్ధి, రసాయన, వస్త్ర, చమురు శుద్ధి రంగాల్లో అవకాశాలు లభిస్తాయని, ఆటోమేషన్ టెక్నీషియన్, ప్రాసెస్ కంట్రోల్ ఇంజనీర్, నాణ్యత నియంత్రణ ఇన్స్పెక్టర్, రోబోటిక్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ వంటి ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు.

ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్స్ చేతివృతులు, హస్తకళలు, ఆభరణాలు, వాచ్ మేకింగ్ ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమేషన్ తదితర రంగాల్లో ఉపాధి కల్పించే కోర్సు అని, మాస్టర్ క్రాఫ్స్ మాన్, డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ ఫర్నిచర్ డిజైనర్ వంటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్) కోర్సు అనంతరం మెకానికల్ డిజైనింగ్ ఇంజనీర్, వెరిఫికేషన్ ఇంజనీర్, సిఏటి టెక్నిషన్, ఎనలిస్ట్, వర్చువల్ టెస్టింగ్ ఇంజనీర్, ప్రొడక్షన్ డెవలప్మెంట్ ఇంజనీర్ గా అవకాశాలు ఉంటాయని తెలిపారు.

అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్ కోర్సు అనంతరం సి.ఎన్.సి. మెషిన్ టెక్నీషియన్, ప్రోగ్రాం డిజైనర్, కోడ్ రైటర్, ప్రోడక్ట్ డిజైనర్ వంటి అవకాశాలున్నాయన్నారు.

మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కోడ్స్ అనంతరం ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ టెక్నీషియన్, ఈవి మెయింటెనెన్స్ ఇంజనీర్, సర్వీస్ సెంటర్ మేనేజర్ వంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఖమ్మం లోనే టేకులపల్లి ఐటిఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్లో 6 నూతన కోర్సులు, ఐటీఐ కోర్సుల ద్వారా భవిష్యత్తు ఉంటుందని యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఎరువుల ఫిర్యాదుల సెల్ ఏర్పాటు...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ఎరువుల కొరత లేదు.. కృత్రిమ కొరత సృష్టితే కఠిన చర్యలు
- ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేయాలి

**సి కె న్యూస్ ప్రతినిధి:**

జిల్లా కేంద్రం, కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు.

ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి, ప్రత్తి, అపరాలు, మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు. వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.

రైతులు తమ ఆధార్ కార్డ్ పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్లో పాఠశాల పనులు - నిధులేమో స్వాహా - ప్రభుత్వ పథకాలకు గండి...

- పెద్దకడుబూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ప్లే గ్రౌండ్ ను బాగు చేయండి సారూ...
- అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతి...

**సి కె న్యూస్ ప్రతినిధి:** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ప్లే గ్రౌండ్ ను బాగు చేయండి అంటూ అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ అధ్వర్యంలో ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు.. బుధువారం అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ పెద్దకడుబూరు మండల సమితి అధ్వర్యంలో ఎంఈఓ రామ్మూర్తి కి తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్, మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ వినతి పత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లే గ్రౌండ్ కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తే పాటశాల హెడ్ మాస్టర్ ఉమా రాజేశ్వరి మాత్రం తూతూ మంత్రంగా పనులు చేసి ఉన్న పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం జరిగిందని వివరించారు. రన్నింగ్ ట్రాక్ కు ఇరువైపుల బ్రిక్స్ తో చిన్న గోడ నిర్మించి ఆమధ్యన ట్రాక్ ఏర్పటు చేయవలసి ఉంటుంది అన్నారు. కానీ నామమాత్రంగా గరుసు తో ట్రాక్ వేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని, పాటశాల అవరణంలో కూడా గుంతల మయం అయినదని, ఈ విషయం పై మీరు స్పందించి హెడ్ మాస్టర్ ఉమా రాజేశ్వరి పై చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. లేని సమక్షమున సమరశీల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు ప్రత్యేక డిమండ్ చేశారు...

